


SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 290 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ సోమవారం - 29 - జూన్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## పవన్ కు కులం రంగు పులిమారు...
# అనితను మేకప్ పేరిట అవమానించారు
### పవన్, అనితపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సీఎం



అమరావతి: విజయవాడలో జరిగిన ఓ ఘటనకు కులం రంగు పులిమి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేయడం, హోంమంత్రి వంగలపూడి అనిత మేకప్‌పై అవమానకరంగా మాట్లాడటం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళల మేకప్ గురించి మాట్లాడటానికి గొడ్డలి పార్టీ వారికి సిగ్గు అనిపించడం లేదని, పోలీసులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇవన్నీ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు మిగతా 2 లో

## జులై మొదటివారంలో భారీ వర్షాలు




- రుతుపవనాల విస్తరణకు సానుకూల పరిస్థితులు
- ఉత్తరాదిలో కొనసాగుతున్న పొడి వాతావరణం
- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి లేకపోవడమే

## గల్ఫ్ దేశాల్లో హై అలర్ట్
# గల్ఫ్‌లో సైరన్ల మోత..




- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రరూపం దాల్చాయి
- దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ , బందర్-ఎ-లెంగెహ్, ఖేష్మ్ ద్వీపం ప్రాంతాల్లో ఉన్న సైనిక లక్ష్యాలపై దాడులు

# కువైట్, బహ్రెయిన్‌లపై విరుచుకుపడిన ఇరాన్..

ట్రంప్ హెచ్చరికతో యుద్ధ మేఘాలు!
అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
కువైట్, బహ్రెయిన్ లక్ష్యంగా డ్రోన్ల ప్రయోగం
ఇరాన్ ఉనికిని తుడిచేస్తామన్న డొనాల్డ్ ట్రంప్
ప్రాంతీయ శాంతి ఒప్పందానికి తీవ్ర విఘాతం

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత తీవ్రరూపం దాల్చాయి. తమ భూభాగంపై అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సంచలన చర్యకు పూనుకుంది. కువైట్, బహ్రెయిన్ దేశాలలో ఉన్న మిగతా 2 లో



## జులై 2న జీరాంజీపై
# తుది నిర్ణయం

- వీబీజీ రాంజీ చట్టాన్ని అమలు చేయకపోతే, కేంద్రం ఉపాధిహామీ పథకానికి సంబంధించిన నిధులను నిలిపివేసే అవకాశం ఉంది
- ప్రత్యేక చట్టం, ఇతర ప్రత్యామ్నాయాల పరిశీలన
- “వీబీజీ రాంజీ చట్టాన్ని న్యాయ, రాజ్యాంగపరంగా వ్యతిరేకించాలని తీర్మానించాం



హైదరాబాద్: తెలంగాణలో జీరాంజీ పథకం అమలు చేయాలా, వద్దా? అనే అంశంపై జూలై 2న జరిగే మంత్రిమండలి మిగతా 2 లో

## శ్రీవారి సేవలో అనంత్ అంబానీ..
# టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం
### తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంత్ అంబానీ




టీటీడీకి రూ.27.5 కోట్లతో 25 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ప్రకటన

బస్సుల నిర్వహణ, డ్రైవర్ల జీతాలు కూడా తామే భరిస్తామని వెల్లడి



## ప్రజావేదిక కూల్చివేతతోనే వైసీపీ విధ్వంసం మొదలైంది

- అమరావతిపై వైసీపీ కక్షగట్టింది: మంత్రి నాదెండ్ల మనోహర్
- అమరావతిపై వైసీపీ కక్షగట్టిందన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి పాల్పడ్డారని ఆరోపణ
- అమరావతిలో పనులు వేగవంతం కావడంతో ఓర్వలేకపోతున్నారన్న నాదెండ్ల
- రాజధానిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపణ



## అధికారులు ధైర్యంగా ప్రక్రియ పూర్తి చేయాలి

- మజ్లిస్ పార్టీ కనుసైగల్లో సర్వే నడవదు
- గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా అనేకసార్లు జరిగింది
- అనర్హులు, చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే దీని లక్ష్యం

హైదరాబాద్: కాంగ్రెస్, భారాసలు ‘సర్’ ప్రక్రియపై అనవసర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని, మజ్లిస్ పార్టీ కనుసైగల్లో ‘సర్’ నడవాలంటే కుదరదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ‘కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మార్చే కార్యక్రమం. మిగతా 2 లో

# కులాన్ని గడప లోపలే వదిలేయాలి
### పార్టీ కోసం 12 ఏళ్లుగా కష్టపడ్డ వారిని గుర్తిస్తున్నాం

- ★సాధికారత అంటే ఒక కులాన్ని బయటకు తీసుకురావడం కాదు. మనం ఎదగాలి, ఎదుటివాళ్లూ ఎదిగేలా చేయాలి
- ★బూతులు తిట్టేవాళ్లుగా, క్రిమినల్స్‌గా కాపుల్ని చూపించే ప్లాన్
- ★అధికారం కోసం ఏ కులాన్నయినా, మతాన్నయినా వైకాపా ఇలాగే వాడేస్తుంది
- ★ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ధ్వజం




, అమరావతి: ‘కులం అనేది సామాజిక సత్యం. దాన్ని మార్చాలనో, సరిదిద్దాలనో ప్రయత్నించను. అలాగని కులం కార్డుతో రాజకీయాలు చేయలేదు, చేయను. కులాన్ని ఇంటి గడప లోపలే వదిలేయాలి. గడప దాటితే మన సంస్కృతి, భాష, దేశం, మానవత్వమే గుర్తుండాలి. ఏ సామాజికవర్గం నాయకత్వం వహించాలన్నా మిగిలిన కులాల ఆమోదం పొందాల్సిందే. సాధికారత అంటే ఒక కులాన్ని బయటకు తీసుకురావడం కాదు. మనం ఎదగాలి, ఎదుటివాళ్లూ ఎదిగేలా చేయాలని మిగతా 2 లో





## జూలై 15 నుంచి కొత్త ఆరోగ్య పథకం

- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త..
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన, నగదు రహిత వైద్యమే లక్ష్యం
- ఉద్యోగ దంపతుల్లో ఒకరి జీతం నుంచే కంట్రిబ్యూషన్ వసూలుకు నిర్ణయం
- త్వరలోనే ఆసుపత్రుల జాబితా, ప్యాకేజీ రేట్లను ప్రకటించనున్న ప్రభుత్వం

## రూ. 586 కోట్లతో మాస్టర్‌ప్లాన్‌కు
# ప్రభుత్వ ఆమోదం
### తొలి విడతలో రూ. 200 కోట్ల నిధులతో ఆలయ విస్తరణ

- వచ్చే ఏడాది జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలి
- మూడో విడతగా భద్రాచలం టెంపుల్ టౌన్ అభివృద్ధిని రూ. 127 కోట్లతో 2029 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక



భద్రాచలం: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రగిరి నూతన రూపు సంతరించు కోనుంది. తొలి దశలో రూ. 200 కోట్లతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించగా పురాతన భవనాలు, ఆలయాల కూల్చివేతతోపాటు నిర్మాణ పనుల ప్రారంభానికి పూజాదికాలు జరపనున్నారు. మిగతా 2 లో




## అది ప్రభుత్వమా, గూండాల రాజ్యమా?
### చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

- అమరావతిలో వైసీపీ నేతలపై జరిగిన దాడిని ఖండించిన జగన్
- చంద్రబాబే ఈ దాడిని ఉసిగొల్పారని తీవ్ర ఆరోపణ
- ఈ దుష్ట సంప్రదాయానికి రెట్టింపు స్పందన ఉంటుందని హెచ్చరిక

అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్నారా లేక గూండాల రాజ్యాన్ని కొనసాగిస్తున్నారా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై

## మాచర్ల గ్రామంలో పల్స్ పోలియో.



గట్టు (శివసూర్య )పోలియో చుక్కలు వేసిన మాచర్ల గ్రామ సర్పంచ్ బుడకల వజ్రమ్మ తిమ్మప్ప. మాచర్ల గ్రామం అంగన్వాడి సెంటర్లో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.సర్పంచ్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అని తెలిపారు మరియు మాచర్ల గ్రామ ప్రజలు తప్పకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మరియు మాచర్ల గ్రామ ప్రజలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## "బీసీలను వాడుకుంది మీరే": రాఘవేంద్రరెడ్డి ఫైర్



మంత్రాలయం,శివసూర్య, జూన్ 28:మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్రరెడ్డి మాధవరంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించిన నేపథ్యంలో ఆయన కౌంటర్ ఇచ్చారు. "బీసీలను ఎప్పుడైనా పక్కన కూర్చోబెట్టుకుని ప్రెస్ మీట్ పెట్టావా? ముఖ్యమంత్రినే విమర్శించే స్థాయి నీది కాదు. అసెంబ్లీకి మీరు పోనేలేదు. అక్కడ జరిగే అభివృద్ధి గురించి మీకేం తెలుస్తుంది?" అని నిలదీశారు.గత ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, "బీసీలను వాడుకున్నారు. అధికారం మీ చేతిలో పెట్టుకున్నారు. ప్రతి బీసీకి పవర్ లేని పదవులు ఇచ్చి, పవర్ ఉన్న పదవులన్నీ మీ సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారు" అన్నారు. మంత్రాలయం అభివృద్ధిపై మాట్లాడుతూ, "మా ముఖ్యమంత్రి మంత్రాలయం నియోజకవర్గానికి ఇన్చార్జ్ గా నేను అడిగిన ప్రతి అభివృద్ధి పనిని సమర్థించారు. మొన్న మాధవరం కార్యకర్తల సమావేశానికి వచ్చినప్పుడు కూడా మంత్రాలయం అభివృద్ధి కోసం నేను అడిగిన ప్రతి పనిని చేశారు" అని చెప్పారు.ప్రస్తుత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ, "మా గవర్నమెంట్ లో ప్రతి మండలంలో అందరికీ సమన్యాయం చేశాము. మీరు అధికారంలోకి వచ్చే ముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మోసం చేశారు. మేము మాత్రం మాటిచ్చినట్టు డీఎస్సీ విడుదల చేసి, పోలీస్ ఉద్యోగాలు కూడా ఇచ్చాము" అని తెలిపారు.

## మానవత్వం చాటిన 2003 బ్యాచ్ మిత్రులు



మంత్రాలయం,శివసూర్య, జూన్ 28:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదర్శ స్నేహానికి నిదర్శనంగా నిలిచారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన తమ సహచర మిత్రుడు అయ్యప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు అంత్యక్రియలకు హాజరైన మిత్రులు, వారి ఆర్థిక పరిస్థితిని గమనించి చలించిపోయారు. తమకు తోచిన మేరకు మిత్రులు రూ.27000 నగదు సహాయాన్ని అయ్యప్ప సతీమణికి అందజేసి భరోసా ఇచ్చారు. ఈ మానవీయ స్పందనకు స్పందించిన అయ్యప్ప భార్య మిత్రులకు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచిన మిత్రుల చర్యను గ్రామస్తులు అభినందించారు.బసవన్న గౌడ్, రంగన్న, అనిల్, రాగన్న, ఎం రాజేష్, రాజశేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## 98% పిల్లలకు పోలియో చుక్కలు: అధికారులు హర్షం



**మంత్రాలయం,శివసూర్య, జూన్ 28:0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం మంత్రాలయం మండలంలోని కల్లుదేవకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఘనంగా నిర్వహించారు.కలుదేవకుంట్ల ప్రభుత్వ వైద్యశాల పరిధిలో మొత్తం 42 బూత్‌లు ఏర్పాటు చేయగా, లక్ష్యం 8453 మంది పిల్లలకు గాను 8303 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. దీంతో ఈ పరిధిలో 98 శాతం మంది పిల్లలకు వ్యాక్సినేషన్ పూర్తయింది.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ బి. సురేష్ మాట్లాడుతూ, "పోలియో**



**చుక్కలు వేయించుకోవడం వల్ల పిల్లలు జీవితాంతం వైకల్యం బారిన పడకుండా రక్షణ పొందుతారు. చుక్కలు వేయించుకోకపోతే పోలియో వ్యాధి వచ్చి పిల్లలు కాళ్లు, చేతులు కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు చుక్కలు వేయించాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వై. గోవిందమ్మ, డాక్టర్ ఎం. భావన, డాక్టర్ పి. వసంత పాల్గొని పర్యవేక్షించారు.సూపర్‌వైజర్లుగా ాఎచీ సి. లక్ష్మి, వీాఎజూా వేణుగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్లు భారతి, మరియమ్మ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతి సచివాలయం నుండి మీాఎూలు, ాచీవీలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఫార్మసీ ఆఫీసర్లు వేణు, రాజు క్షేత్రస్థాయిలో సేవలందించారు.వైద్య సిబ్బంది కృషి వల్ల కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతమైందని అధికారులు తెలిపారు.**

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎస్ ఐ ఆర్ కార్యక్రమం.



అయిజ (శివసూర్య )అయిజ మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 15వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సులోచనమ్మ వార్డు, 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి వార్డులో విస్తృతంగా వార్డు పర్యటన నిర్వహించి ప్రజలకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ, ఓటు హక్కు పరిరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం అయిజ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి అల్లంపూర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్ , నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ సిద్దేశ్వర్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్,ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాలను ప్రజల ముందుంచారు.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాస్టర్ షేక్షవలి ఆచారి మాట్లాడుతూ,ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, అర్హులైన ఒక్క ఓటరికి కూడా అన్యాయం జరగకుండా అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయడం, ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవడం, అవసరమైతే అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలు, ఓటరు హక్కుల రక్షణ కోసం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ సంకాపురం రాముడు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్.



అయిజ (శివసూర్య ) రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో నిర్వహిస్తున్న కార్యక్రమంలో సింధనూర గ్రామంలో పల్స్ పోలియో, ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఇంద్రసేనగౌడ్ అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సం ల వయస్సు ఉన్న పిల్లలు వరకు తల్లి తండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని సింధనూరు గ్రామ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్ కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, నాయకులు.రవి కుమార్ రెడ్డి, దేవేంద్ర , నల్లన్న గౌడ్, చంద్రశేఖర్. పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు. యువ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్.



అయిజ (శివసూర్య )గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ, కర్ణాటక, సరిహద్దు ప్రాంతమైన సింధనూర్ పరిసర ప్రాంతాలు, రోడ్లు తదితర, అభివృద్ధి కార్యక్రమాల గురించి, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ యువ నాయకుడు ఇంద్రసేన గౌడ్ నిరంతరశీ గా పర్యవేక్షిస్తూ, ప్రజల అవసరాలను తీరుస్తూ, గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి తో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సింధనూరు గ్రామం నుండి కర్ణాటక రాష్ట్రం తలమారి గ్రామానికి పోయే ఆర్ డి ఎస్,కెనాల్ ఎక్కే దగ్గర దిగే దగ్గర,సరిహద్దుల్లో చాలా సంవత్సరాల నుండి రోడ్డు గుంతల మయంగా మారింది .వర్షాకాలంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యే వారు అమావాస్య రోజు ప్రయాణికులు కింద పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. సింధనూరు గ్రామ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్ గారు మారం వేయించి ప్రజల రాకపోకలు సజావుగా సాగేలా కృషి చేశారు. తలమారి గ్రామస్తులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## తిమ్మప్పను పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా నేతలు

## రూ.65 వేల ఆర్థిక సహాయం అందజేత

"యూనియన్ అన్ని విధాలుగా అండగా ఉంటుంది" -- ఫోన్లో పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు



ఆలూరు,శివసూర్య,జూన్ 28:ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిప్పగిరి మండలానికి చెందిన విశాలాంధ్ర రిపోర్టర్ తిమ్మప్పను ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ నాయకులు ఆదివారం పరామర్శించారు. చిప్పగిరి మండలంలోని తిమ్మాపురంలో ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్. రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యుడు కే. నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బీ. సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ప్రాణాపాయం తప్పించుకోవడం అదృష్టమని పేర్కొన్నారు. తిమ్మప్ప త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. యూనియన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు ఫోన్ ద్వారా తిమ్మప్పను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. చికిత్స కోసం రూ.4.50 లక్షలకు పైగా ఖర్చు అయ్యిందని తిమ్మప్ప వివరించగా, సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అధికారులతో మాట్లాడి తప్పకుండా సహాయం అందేలా కృషి చేస్తామని ఐవీ సుబ్బారావు హామీ ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా, నియోజకవర్గ కమిటీల ఆధ్వర్యంలో రూ.65 వేల ఆర్థిక సహాయాన్ని తిమ్మప్పకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్, చంద్రమోహన్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీధర్, తాలూకా ప్రధాన కార్యదర్శి చంద్రబాబు, నాయకులు భీమా, గోపాల్, జెమిని, వీరేశ్, రామ్ మోహన్, బాషా, కృష్ణమూర్తి, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా నాయకులు కంపాటి భగత్ దంపతులకు సత్కారం చేసిన జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



అలంపూర్, శివసూర్య, జూన్ 28: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీకి చెందిన భాజపా నాయకులు కంపాటి భగత్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద ఆశీర్వచనాలు అందించి మంగళాశాసనాలు తెలియజేశారు. కంపాటి భగత్ దంపతులు ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యాలు పొందుతూ జీవితంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ధన్వంతరి, శ్రీ వెంకటేశ్వర స్వామి, గుంటి రంగనాథ స్వామి వారి దివ్య శుభాశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఈడుగోనిపల్లి ఆంజనేయులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి జీవితంలో ఆధ్యాత్మికత పరమావధిగా జీవించాలి --- జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూన్ 28:ప్రతి మనిషి తన జీవితంలో ఆధ్యాత్మికతను పరమావధిగా తీసుకుని జీవించాలని జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ సమీపంలోని భరత్ నగర్‌లో వైష్ణవ బంధువులు, ఆత్మీయుల ఆధ్వర్యంలో ఇస్కాన్ బృందం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన తులసి పూజ, సామూహిక భజన కార్యక్రమం, శ్రీకృష్ణ లీలలు, కృష్ణ పరమాత్మ సేవా తత్వం, భక్తి, ప్రేమ, సేవా భావం వంటి అంశాలపై ప్రత్యేకంగా ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించడం జరిగింది.చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, భగవంతుని సేవలో నిమగ్నమై ప్రేమ, సేవ, భక్తి మార్గంలో నడవడం ద్వారానే మానవ జీవితం సార్థకమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రభూజి, మాజీ ఎంపీపీ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ గోపాల్, భరత్ నగర్ కాలనీవాసులు, భక్తులు మరియు పలువురు ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం నిర్వహించిన సామూహిక భజన కార్యక్రమం భక్తి పారవశ్యంతో కొనసాగిందని ఆచార్య చక్రవర్తి చార్యులు తెలిపారు.

## హరిప్రసాద్ కుమారుడు చేతన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య జూన్ 28: జోగులాంబ గద్వాల జిల్లా రామాపురం గ్రామానికి చెందిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి అర్చకులు అయిన హరిప్రసాద్ కుమారుడు చేతన్ జన్మదిన సందర్భంగా ధూప దీప నైవేద్య జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, శుభాశీస్సులు, మంగళాశాసనాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, చేతన్ శ్రీలక్ష్మి ఉన్నత విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగం పొంది, సమాజంలో పదిమందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, విజయాలు కలగాలని ఆశీర్వదిస్తూ ప్రత్యేక మంగళాశాసనాలు అందజేశారు.వికాస తరంగిణి డీ.డీ.ఎన్.ఏస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామంజోగులాంబ, శివసూర్య జూన్ 28 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



బుక్కరాయసముద్రం .... జూన్ 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న పెద్దమ్మ గుడి దగ్గర ఉన్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని బుక్కరాయసముద్రం ఎంపీపీ దాసరి సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో చుక్కలు 0 నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఇ.బి. దేవి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని ప్రసన్న భారతి , జిల్లా మలేరియా అధికారి డి ఓబులు , జిల్లా ఐసిడిఎస్ పిడి ఇంచార్జ్ సాజిదా , సిడిపిఓ లలితమ్మ, డాక్టర్ తెహరోన్నిసా డాక్టర్ షర్మిల, ఈవో ఆర్డి సదాశివ , పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు , ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు మానేరి కొండమ్మ పాల్గొన్నారు.

## పొన్నూరులో పల్స్ పోలియో కార్యక్రమం..



పొన్నూరు జూన్ 28. :ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పొన్నూరు పట్టణంలో వాడవాడల జరిగింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని పట్టణ ఆరోగ్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. బస్టాండుల్లో, కమ్యూనిటీ సెంటర్ల వద్ద ,ప్రధాన కూడళ్ళు, సినిమా హాల్స్ వద్ద,రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో శిబిరాలు నిర్వహించి ఐదు సంవత్సరములు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ షారోన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ షారోన్ వైద్య బృందంతో పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించి పోలియో చుక్కలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సి ఓ సువార్త కుమారి, వైద్యశాలల సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గాంధారి మండలంలో పలు ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



. గాంధారిగాంధారి మండల కేంద్రంలో మరియు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం పలు ప్రారంభోత్సవాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ విచ్చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ తెలిపారు గాంధారి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ చిన్నపోతంగల్ గ్రామంలో గ్రామ పంచాయితీ నూతన భవనం ప్రారంభోత్సవ తిమ్మాపూర్ గ్రామంలో మహిళా సంఘ సమాఖ్య భవనం భూమి పూజ పిస్కుల్ గుట్ట తండాలో గ్రామ పంచాయితీ నూతన భవనం ప్రారంభోత్సవ నేరాల్ తండాలో గ్రామ పంచాయితీ నూతన భవనం ప్రారంభోత్సవ చద్మల్ గ్రామంలో గ్రామ పంచాయితీ నూతన భవనం ప్రారంభోత్సవం వండ్రికల్ గ్రామంలో గ్రామ పంచాయితీ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమలు ఉంటాయని గాంధారి మండలంలోని గ్రామ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు

## నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన చైర్మన్ మహేష్



చొప్పదండి: పోలియో చుక్కలు వేయించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా తల్లిదండ్రులు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ తెలిపారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం చొప్పదండిలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 0 నుండి 5 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. “పోలియో రహిత సమాజమే మనందరి లక్ష్యం. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చూడాలి” అని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లలో ఉదయం నుంచి చుక్కల కార్యక్రమం కొనసాగుతోందన్నారు. చైర్మన్ మహేష్ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు రామడుగు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం



చొప్పదండి,రామడుగు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం రామడుగు మండల కేంద్రంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జవ్వాజి అజమ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాట్లాడుతూ....ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారు.రామడుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు, చేపట్టారు.రామడుగు మండల కేంద్రంతో పాటు 23 గ్రామ పంచాయతీలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారు.ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. ఇది పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఎన్.ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వీరంతా పిల్లలకు చుక్కలు వేయడంలో చురుగ్గా పాల్గొన్నారు.గ్రామ ప్రజలు తమ చిన్నారులను తీసుకువచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సామాన్య ప్రజల భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత బలాన్ని చేకూర్చింది.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహరం వేడుకలు..



పొన్నూరు జూన్ 28 .గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ పరిధిలోని డప్పేట పీరానే పీర్ గౌసే ఆజమ్ దస్తగీర్ మార్కెట్ జెండా చెట్టు వద్ద మొహరం వేడుకలు ఘనంగా ముగిశాయి.దైవ ప్రవక్త మొహమ్మద్ మనమడులు హసన్, హుసేన్ పరమపదించిన ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ఈ మొహరం పది రోజులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భాన్ని వారిని గుర్తు చేసుకుంటూ స్థానిక మార్కెటు జెండా చెట్టు వద్ద పది రోజుల పాటు మిలాద్ చదవడం జరిగింది. పదోరోజు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. 11 అన్నదానం నిర్వహించారు. మొహరం జియారత్ ప్రసాదం పంపిణీ చేసినట్లు జెండా చెట్టు ముజావర్ భక్తుడు ఎక్స్ ఆర్మీ సయ్యద్ జైను తెలియజేశారు. మొహరం వేడుకలు మొదటి పదిరోజులు మిలాద్ చదువుతూ ముస్లింలు ఈ కార్యక్రమాలు నిర్వహించుకుంటారని అన్నారు. ఈ మొహరం వేడుకల సందర్భంగా అన్నదానానికి సహకరించిన దాతలు అందరికీ ఆ దేవుని ఆశీర్వాదములు ఎల్లప్పుడూ ఉంటాయని సయ్యద్ జైను దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎదురెదురు బైకులు రెండు ఢీకొనగా ఒకరి పరిస్థి తి విషమము ఇ రువురు మృతి



రేపల్లె జూన్ 28 రెండు బైకులు ఢీకొనగా ఇరువురు యువకులు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన రేపల్లె





నుండి పెనుమూరు వెళ్లే రహదారిలో చోటుచేసుకుంది పోలీసులు కథనం ప్రకారం కృష్ణాజిల్లా కోడూరు మండలం పీ రా గ్రామానికి చెందిన జి బాపనయ్య నాంచారమ్మ వారి ఐదేళ్ల కుమారుడుతో రేపల్లె నుండి కృష్ణాజిల్లా వారి గ్రామానికి వెళుతుండగా కృష్ణాజిల్లా లక్ష్మీపురానికి చెందిన రాకేష్ ఎం ప్రకాష్ అనువారు ద్విచక్రవాహనంపై రేపల్లె వస్తుండగా టపాకాయల దుకాణం సమీపంలో రెండు బైకులు ఒకటి ఢీకొని బాపనయ్య రాకేష్ వారు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రకాష్ అనే అతనికి తలకు బలమైన గాయాలు తగిలాయి దీంతో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం తెనాలికి తరలించారు. నాంచారమ్మని ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి తన కళ్ళు ఎదిగిటే భర్త చనిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది ఐదు సంవత్సరాల బాబుకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో కొంత ఊరటం ఊరట కలిగింది.

## గుర్జాల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గుర్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మంగళారం పులి సాయిలు ను ఏకగ్రీవంగా ఉప అధ్యక్షుడు గా మంగలి గోపాల్, కార్యదర్శి గా జాదవ్ సంగ రావు, కోశాధికారి గా వడ్ల ప్రభాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు మంగలి దయాకర్, ఉప అధ్యక్షుడు మొలుగు సురేష్, మైనారిటీ అధ్యక్షుడు గా ఎండి మాజిద్, ఉప అధ్యక్షుడు ఎండి అమీన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప దేవాలయం నిర్మాణానికి తన వంతుగా సాయం చేస్తున్న గ్రామ నాయకులు



జూన్28గడ్డపోతారం మున్సిపల్ గడ్డపోతారం అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా వావిలాల్ మాజీ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ మద్దూర్ పటేల్ మాణిక్యరావు ఒక లక్ష ఐదు వేల రూపాయలు మత్స్యశాఖ సంఘం ఉపాధ్యక్షులు సూరారం నాగేష్ ఒక లక్ష రూపాయలు కొత్తపల్లి నరేందర్ రెడ్డి ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతుగా విరాళం అందజేశారు చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర గురు స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బాలుగారి శ్రీనివాస్ ఆలయ వైస్ చైర్మన్ శివశంకర్ జ్యోతిష్ శ్రీకాంత్ సత్యనారాయణ పాల్గొన్నారు

## మాన్ కీ బత్ 135వ కార్యక్రమం



రేపల్లె జున్ 28 135వ మాన్ కీ బత్ కార్యక్రమం రేపల్లెలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం అనంతరం గురుకుల పాఠశాలలోనే చదివినటువంటి విద్యార్థిని హాసిని ఐఐటి సీటు సాధించినటువంటి విద్యార్థినిని విద్యార్థిని తండ్రిని సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దాసుబాబు మరియు బేతపూడి వెంకటేశ్వరరావు రేపల్లె రూరల్ అధ్యక్షుడు డేనియల్ బాబు క్రాప్ రాజేష్ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు స్కూల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు మరియు బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## చెట్టుకు ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



గాంధారి గాంధారి మండల కేంద్రం చెందిన భోగం రవీందర్ శనివారం సాయంత్రం గ్రామంలోని సంగెంరేవు పెద్దవాగులు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు గాంధారి గ్రామస్తుడు భోగం రవీందర్ తండ్రి నారాయణ 30 సంవత్సరాలు మద్యం మత్తులో తన భార్య ఫోన్ లిఫ్ట్ చేయలేదు అని కోపం తో సంగెంరేవు పెద్దవాగులో చెట్టుకు ఊరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు మృతుని భార్య కీర్తన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారుమృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారుc

## బిఎల్ఏ లతో కలిసి ఏన్యూమరేషన్ పత్రాలు పంపిణీ చేసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు జూన్ 28 రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారి పల్లి మండలం లో సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు మంగంపేట



==2నందు 153 బూత్ పరిధి లో బిఎల్ఓ వెంకటరమణ గారు మరియు బి ఎల్ ఏ వైయస్సార్సీపీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ అందే వెంకటేష్, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఓరుగంటి అనిల్ స్వామి అద్వర్యం లో ఏన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీనివాసులు,చంటి, భార్గవి,శ్రీకాంత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇసుకపల్లిలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమం..... పరిశీలించిన తాహసిల్దార్ ఎం. సుజాత



నందలూరు, జూన్ 28మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల ఇసుకపల్లి హరిజనవాడ నందు జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమాన్ని మండల తాహ సిల్దార్ ఎం. సుజాత ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఇటువంటి సందేహాలకు తావు ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ షేక్ ఆరిఫ్, మాజీ ఎంపీటీసీ మాడ పూరి శ్రీరాములు మరియు మాడపూరి బాల తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి డీ.డీ.ఎన్.ఏస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామం



జోగులాంబ, శివసూర్య జూన్ 28 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## అక్నాపూర్‌లో రోజురోజుకు తీవ్రతరం అవుతున్న విద్యుత్ సమస్య..!! పట్టించుకునే వారే లేరని గ్రామస్తుల ఆవేదన.



జూన్ 28 వికారాబాద్ జిల్లా.నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామంలో రోజురోజుకు విద్యుత్ సరఫరా సమస్య తీవ్రంగా మారుతోందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ కరెంట్ నిలిచిపోవడం, తక్కువ వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరా కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తాగునీటి సరఫరా, గృహ అవసరాలు, వ్యవసాయ పనులు కూడా విద్యుత్ సమస్య కారణంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు సమస్య పెరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని వారు అన్నారు.అక్నాపూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అసిస్టెంట్ ఇంజనీరింగ్ శ్రీకాంత్ రెడ్డిని వివరణ కోరగా...!!వర్షాకాలం గాలి ఎక్కువగా రావడంతో లైన్ ట్రిప్ కావడం జరుగుతుంది.అక్కడ అక్కడ వైర్లు తెగిపోతుండటం జరుగుతుంది ఇకముందు ఇలాంటి సమస్య రాకుండా చూసుకుంటామని అన్నారు.

## ఎంద గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

గ్రామ సర్పంచ్ కిరణ్ రాథోడ్..



ఖానాపూర్ నియోజకవర్గం జూన్ 28;ఎంద గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిరణ్ రాథోడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ రాథోడ్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

### ప్రతి ఒక్కరూ పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి....

పెద్ద బెల్లాల్ సర్పంచ్ ఈదుల తిరుపతి...



ఖానాపూర్ నియోజకవర్గం జూన్ 28;పెద్ద బెల్లాల్ గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద బెల్లాల్ మొర్రిగూడెం గ్రామంలో ఉప సర్పంచ్ తక్కల రమ్య రవీందర్ లతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కల్పించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బతుల వంశీ, చిన్న రాజం, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడి టీచర్ స్వరూప, ఆశా వర్కర్ ప్రమీల ,మరత , యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్టీల్, సిమెంట్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు...!!



జూన్ 28 వికారాబాద్ జిల్లా.నవాబుపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టీల్ మరియు సిమెంట్ షాప్‌ను స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రొపెరేటర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, మండల ప్రజలకు నాణ్యమైన స్టీల్, సిమెంట్ సామగ్రిని సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఈ షాప్‌ను ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. కొత్త వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని, యజమానులు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి,కోప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్, శాంతికుమార్, నాయకులు ముకుందరెడ్డి, సంతోష్ కుమార్, రాజు,ప్రజాప్రతినిధులు, వ్యాపారులు,అభిమానులు, తదితరులు పాల్గొని షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీపెద్దమ్మ తల్లి విగ్రహాలకు ఘనంగా ధాన్యధివాసం ఫల పుష్ప శయ్యాధివాసం.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరుకానున్న మంత్రి పొన్నం..

జాతరకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్న ముదిరాజ్ లు



చిగురుమామిడి/:చిగురుమామిడి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న జరిగే పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అదివారం శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో ఆకవరం మఠం శివప్రసాద్ చేతుల మీదిగా పెద్ద ఎత్తున నిత్యహోమం,నిత్యపూజ,ధన్య దివాసం,ఫల పుష్ప శాయ్యాధివాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.ధాన్యధివాసంలో విగ్రహ ప్రతిష్ఠకు లేదా పూజా మహోత్సవాలకు ముందు విగ్రహాలను పవిత్రమైన ధాన్యంలో పూజించే ప్రక్రియ అని దీనివల్ల విగ్రహాలకు నూతన శక్తి చేకూరుతుందని భక్తులు చెబుతున్నారు.మాజీజెడ్పిటిసి గీకురు రవీందర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనగా వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ నేల 29న సోమవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట,జులై 1న పెద్దమ్మ తల్లికి బోనాలు,జూలై 2న అమ్మవారికి ఓడి బియ్యం కార్యక్రమంతో శ్రీపెద్దమ్మ తల్లి జాతర ముగుస్తుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్,పొగాకుల సదానందం, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరి పాలకేంద్రం అధ్యక్షుడిగా పిట్టల తిరుపతి మూడోవసారి ఎన్నిక...



చిగురుమామిడి/జనం రిపోర్టర్ :మండలంలోని కరీంనగర్ డెయిరీ సుందరగిరి అధ్యక్షుడిగా మరోసారి పిట్టల తిరుపతి ఎన్నికయ్యారు.పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించిన తరువాత అధ్యక్షులుగా మూడవసారి పిట్టల తిరుపతిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.అధ్యక్షుడితోపాటు ఇద్దరు నూతన డైరెక్టర్లుగా పత్తెం రమేష్,మెడబోయిన తిరుపతిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మేనేజర్ చింతపూల నాగయ్య,సూపర్ వైజర్లు అప్పాల మల్లయ్య,సీత రవి,డైరెక్టర్లు గందే రమేష్,గందే శ్రీనివాస్,గండికోట చిన్నశ్రీనివాస్,బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరి శ్రీనివాస్, ఎనగందుల శారద,పాలకేంద్రం కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,వెంకటేష్, గంగరాజు,రాజకుమార్,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



చిగురుమామిడి/:తుది శ్వాస విడిచే వరకు సిపిఐ పార్టీలో కొనసాగిన కుందేళ్ళ వెంకటి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ వెంకటి తన తుది శ్వాస విడిచే వరకు సిపిఐ పార్టీలో కొనసాగారని ఆయన మృతి సిపిఐకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఐ నేతలతో కలిసి వెంకటరెడ్డి కుందేళ్ళ వెంకటి కుటుంబాన్ని పరామర్శించి వెంకటి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటి చిన్నతనం నుండే భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరారని,పార్టీ పట్ల అంకిత భావంతో ఉండేవాడని ఎవరెన్ని పార్టీలు మారినా ఆయన మాత్రం చివరి శ్వాస విడిచే వరకు ఎర్రజెండాను వీడలేదని,ప్రజా సమస్యలపై సిపిఐ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,పార్టీ బలోపేతం కోసం గ్రామంలో కృషి చేశాడని అలాంటి క్రమశిక్షణ కలిగిన వెంకటి మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వెంకటరెడ్డి ధైర్యం చెప్పారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వెంకటి కి ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారని వారు ఇంకా చదువుకుంటున్నారని, వారు నివసిస్తున్న ఇల్లు కూడా శిథిలావస్థలో ఉందని,వారికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, అందె చిన్న స్వామి, బూడిద సదాశివ, సిపిఐ,గ్రామ కార్యదర్శి అందె సంపత్,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపురెడ్డి, శ్రీసిపిఐ సీనియర్ నాయకులు బండారుపెల్లి తిరుపతి,తాళ్ళపెల్లి చంద్రయ్య,ఎలగందుల రాజు, గందె కొమురయ్య, గంట వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## : పోలియో మహమ్మారిని తరిమేద్దాం

నిజాంపట్నం జూన్ 28 కంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహిస్తూ చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు రేపటి పౌరులను పోలియో రహితంగా చిన్నారులుగా ఉంచడం మన అందరి సామాజిక బాధ్యత అని టిడిపి సీనియర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కూచినపూడి సచివాలయంలో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు ఎల్లయ్య పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఇంట్లో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడమే కాకుండా మీ పరిసరాలలోని వారికి కూడా పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించండి అని ఆయన పిలుపునిచ్చారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలులే చిన్నారులకు ఆరోగ్యదాయకం



నిజాంపట్నం జూన్ 28 "రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ఐదేళ్ల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని టిడిపి సీనియర్ నాయకులు మరియు ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు గోపి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మొగధరమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించుకున్న ఎడల పిల్లలకు ప్రాణాంతకరమైన పక్షవాతం, పోలియో వ్యాధి నుండి జీవితాంతం రక్షణ లభిస్తుందని ఆయన చెప్పారు. పోలియో అనేది అత్యంత అంటువ్యాధి ఇది ఎక్కువగా చిన్నపిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. ఇది నాడి వ్యవస్థ పై దాడి చేస్తుందని వెన్నుముక మరియు శ్వాసకోశ, పక్షవాతానికి దారితీస్తుందని ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సభలో పాల్గొన్న జడ్పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య

నిజాంపట్నం జూన్ 28 ప్రతినిధి జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఉపాధ్యాయురాలు తోటకూర పద్మావతి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం బావాజీపాలెం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వీడ్కోల మహోత్సవ కార్యక్రమంలో నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చందు వెంకటేశ్వరరావు - పద్మావతి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి, బహుమతులు అందజేసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగానికి ఆమె అందించిన సేవలను నర్రా సుబ్బయ్య కొనియాడారు.



## : ఇసుక టిప్పర్ ను పట్టుకున్న పోలీసులు

### అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ ఐ ప్రసాద్



సింగనమల.. మండలంలో రాచేపల్లి గ్రామానికి చెందిన సుబ్బన్న గారి శివరాం ప్రసాద్ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను టిప్పర్ తో తోలుతున్నాడు. ఆదివారం సాయంత్రం ఎస్ ఐ ప్రసాద్ కు సమాచారం రావడంతో రాచేపల్లి ఇసుక ప్రాంతానికి వెళ్లి టిప్పర్ ను పట్టుకొని పోలీసుల అదుపులో ఉంచుకున్నారు. ఎటువంటి భయం లేకుండా పట్టపగలే ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా



సాగుతోందనీ మండలంలోని ప్రజలు నిత్యం చర్చించుకుంటున్నారు.అక్రమార్కులు ట్రాక్టర్ల తో పగలు ఒకచోట డంపు చేసి టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు.గత 20 రోజులుగా ఈ అక్రమ వ్యాపారం పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా కొనసాగుతోందనీ విమర్శలు వినిపిస్తున్నాయిఈ అక్రమ ఇసుక దందాతో ఇసకాసురులు లక్షలాది రూపాయలు అక్రమంగా వెనకేసుకుంటున్నారు. ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరపడం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ ప్రసాద్ తెలిపారు. ఎంతటి వారినైనను ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. రాచేపల్లిలో అక్రమంగా తోలుతున్న ఇసుక టిప్పర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్.

కానిస్టేబుల్ కి బండ్లు ఆపి దౌర్జన్యంగా బండి తాళాలు లాక్కొనే అధికారం ఎక్కడిది,

ఆ అధికారం ఎవరిచ్చారు?

ఇతని పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోని అధికారులు.



జిల్లా బ్యూరో,.నిత్యం రద్దీ గా ఉండే గుంటూరు మార్కెట్ హిమని సెంటర్ లో ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ అను నిత్యం మద్యం సేవిస్తూ వెహికల్స్ ఆపి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం.కానిస్టేబుల్ కి బండ్లు ఆపే అధికారం ఎక్కడిది, ఎవరు ఇచ్చారాని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాహనదారుల తప్పిదం ఉంటే చలానాలు రాయాలి కానీ డబ్బులే ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్న కానిస్టేబుల్. డబ్బులు ఇవ్వకపోతే మీకు భారీగా చలానాలు వేస్తాను డబ్బులు ఇస్తే తక్కువలో పోతుంది అని వాహనదారుల పైన బూతుల పర్వం తో దాడికి దిగుతున్నాడు.ఇతని పైన ఇది వరకు కూడా ఇలాంటి కంప్లైంట్ స్ ఉన్నాయి.వాహనదారులను కొట్టె అధికారం ఇతనకు ఎక్కడిది, అధికారం ఎవరు ఇచ్చారు.వెళ్లే వాహనాలకు ఎదురుగా వచ్చి హటాత్తు గా బండి తాళాలు లాక్కోవడం వలన వాహనదారులు క్రింద పడిపోయే అవకాశం కలదు. ఐనా సరే అతని తీరు మార్చుకోవడం లేదు.ఫోన్ పే నెంబర్ చెబుతాను ఫోన్ పే చేయండి అంటూ బెదిరింపులకు దిగుతున్నాడు.ట్రాఫిక్ కానిస్టేబుల్ కి బండి తాళాలు లాక్కొనే అధికారం ఎక్కడిది అని, వాహనదారులు ఆశ్చర్య పోతున్నారు. ట్రాఫిక్ డియస్పి మరియు సీఐ మంచి వారు ఇలాంటి కానిస్టేబుల్ వలన డిపార్ట్మెంట్ వారికి చెడ్డ పేరు వస్తుంది అని వాహనాదారుల అభిప్రాయం.ఇంత జరుగుతున్నా కూడా డిపార్ట్మెంట్ వారు ఇతని పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



## కెఎస్ అగ్రహారం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి పూజలలో పాల్గొన్న పాటూరు శ్రీనివాసుల రెడ్డి సతీమణి.



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు జూన్ 28 రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం కే ఎస్ అగ్రహారం పంచాయతీ రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి సతీమణి పాటూరు సుమలత మరియు టిడిపి నాయకులు నాగిరెడ్డి గిరిధర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి వెంకటేశ్వర స్వామి పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు అందుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పాటూరి సుమలతకు మరియు టిడిపి నాయకులకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రభుత్వ నియంత్రణ పరిధిలోకి

# ఇన్‌ఫ్లుయెన్సర్లు

## ఐటీ నిబంధనలకు సవరణలు ప్రతిపాదించిన కేంద్రం

## అమలైతే పోస్ట్ చేసే ప్రతి విషయంపై పెరగనున్న నిఘా

వార్తలు, రాజకీయ సంబంధ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారా? రానున్న రోజుల్లో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే. ఐటీ నిబంధనలు--2021కి కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కొన్ని సవరణలను ప్రతిపాదించింది. ఇవి కార్యరూపంలోకి వస్తే యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను కూడా ప్రచురణకర్తలుగా పరిగణిస్తారు. అంటే వారు పోస్ట్ చేసే ప్రతి విషయంపై ప్రభుత్వ నిఘా, బాధ్యత పెరుగుతుంది.

క్రియేటర్లూ జాగ్రత్త..

వార్తలు, రాజకీయ సంబంధ పోస్టులను పంచుకునే యూట్యూ బర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లను ఇప్పటివరకు ప్రభుత్వం వార్తా సంస్థలుగా గుర్తించలేదు. దీనివల్ల టీవీ చానెళ్లకు ఉండే కఠిన నిబంధనలు వీరికి ఉండేవి కావు. ప్రతిపాదిత కొత్త సవరణల ప్రకారం ఏదైనా కంటెంట్‌ను 'తప్పు'అని ప్రభుత్వం భావిస్తే.. దాన్ని వెంటనే తొలగించే అధికారం ప్రభుత్వానికి పెరుగుతుంది. అంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేసేటప్పుడు క్రియేటర్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

### ఏమిటీ కొత్త ప్రతిపాదన?

సమాచార సాంకేతికత (మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళి) రెండో సవరణ నిబంధనలు--2026 కోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదాను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 వరకు ప్రజల అభిప్రాయాలను కోరింది. సురక్షితమైన ఇంటర్నెట్‌ను నిర్మించడమే దీని లక్ష్యమని ప్రభుత్వం చెబుతుండగా.. విమర్శకులు మాత్రం ఇది సామాన్యుల డిజిటల్ వాక్ స్వాతంత్ర్యంపై ప్రభుత్వానికి అపరిమితమైన కొత్త అధికారాలను కట్టబెడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ ఈ ముసాయిదా నిబంధనలను డిజిటల్ నియంతృత్వంగా అభివర్ణించింది.

### పరిధిలోకి ఎవరు వస్తారు?

ఈ సవరణలు యూట్యూబర్లు, ఇన్‌స్టాగామ్ రీల్స్ క్రియేటర్లు, 'ఎక్స్'యూజర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లతో సహా ప్రైవేట్ వ్యక్తులు పోస్ట్ చేసే వార్తలు, రాజకీయ అభిప్రాయాలతో కూడిన కంటెంట్ ఐటీ నిబంధనలలోని 'పార్ట్--3'పరిధిలోకి వస్తాయి. గతంలో వృత్తిపరమైన మీడియా సంస్థలకు మాత్రమే పరిమితమైన మూడంచెల పర్యవేక్షణ విధానం ఇకపై వీరికి కూడా వర్తిస్తుంది.

### కొత్త నిబంధన ఏమిటి?

ప్రభుత్వం జారీ చేసే లిఖితపూర్వక వివరణలు, సలహాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలను సోషల్ మీడియా సంస్థలు కచ్చితంగా పాటించాలి. ఏదైనా ప్లాట్‌ఫాం నిరాకరిస్తే వాటికి ఉన్న 'సేఫ్ హార్బర్'రక్షణను ప్రభుత్వం రద్దు చేస్తుంది. సాధారణంగా సోషల్ మీడియాలో ఎవరో ఒకరు తప్పుడు పోస్ట్ పెడితే దానికి ఆ సంస్థను బాధ్యులను చేయకూడదనేది సేఫ్ హార్బర్ నిబంధన ఉద్దేశం. ఈ రక్షణ పోతే యూజర్లు చేసే ప్రతి తప్పుకు లేదా పెట్టే ప్రతి వివాదాస్పద పోస్ట్‌కు సదరు కంపెనీయే బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనివల్ల కోర్టు కేసులు, భారీ జరిమానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

### ఎంత సమయంలో తొలగించాలి?

నోటీసు అందిన 2--3 గంటల్లో ప్లాట్‌ఫాంలు సదరు కంటెంట్‌ను తొలగించాల్సి ఉంటుంది. 2021 నిబంధనల ప్రకారం గతంలో ఉన్న 24--36 గంటల సమయ పరిమితితో పోలిస్తే ఇది చాలా పెద్ద మార్పు.

### విస్తృత చర్యల్లో భాగమా?

ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం డీప్‌ఫేక్స్, ఏఐ ద్వారా సృష్టించిన కంటెంట్‌పై కొన్ని నిబంధనలు తెచ్చింది. దీని ప్రకారం అలాంటి కంటెంట్ ఏఐతో రూపుదిద్దుకుందని లేబుల్ వేయడం, ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరగా తొలగించడం తప్పనిసరి చేశారు. ఇప్పుడు వస్తున్న కొత్త ఐటీ ప్రతిపాదన దీనికి తదుపరి దశ. ఆన్‌లైన్లో ప్రజలు మాట్లాడే లేదా పెట్టే పోస్టులపై ప్రభుత్వ పర్యవేక్షణను మరింత పటిష్టం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

## మధ్యప్రాచ్య శాంతి కోసం కలిసి పనిచేద్దాం

### - చైనా- రష్యాలు ప్రతిన



బీజింగ్ : మధ్యప్రాచ్య శాంతి కోసం రష్యా - చైనాలు ప్రతినబూనాయి. హర్మూజ్ జలసంధి మూసివేత అనంతం ప్రాంతీయ స్థిరత్వానికి, ఇంధన సరఫరా గొలుసుకు ప్రమాదం కలిగించే పరిస్థితిని ఖండించడానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఒత్తిడి తేవడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తమ పదవులను ఉపయోగించుకోవాలని రష్యా- చైనాలకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలు అంగీకరించారు. వ్యూహాత్మక అంశాలపై రష్యాతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి తెలిపారు. రష్యా- చైనాలు చేసే ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ప్రాంతీయ శాంతిని నెలకొల్పడం, స్థిరత్వాన్ని పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యాలని వాంగ్‌యి అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణ విస్తరణను నివారించడానికి, ఈ ప్రాంతంలోని దేశాల సమగ్రతను కాపాడటానికి రెండు ప్రధాన శక్తులు కలిసి రావడం.. వాటి ప్రభావం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రష్యా- చైనాలు ప్రాంతీయ శాంతికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీష్ తివారీ విమర్శించారు.

## ప్రపంచంలో 1970ల నాటికన్నా తీవ్రమైన చమురు సంక్షోభం


సిడ్నీ : 1970ల నాటి రెండు సంక్షోభాల కన్నా తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఏ) చీఫ్ ఫతిహ్ బిరోల్ హెచ్చరించారు. కాన్‌బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు మరియు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ఈ సంక్షోభం ప్రస్తుతం రెండు చమురు సంక్షోభాలు మరియు గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని అన్నారు. హార్ముజ్ జలసంధిని మూసివేయడం మరియు ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్‌ఎన్‌జి) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, వీలైనంత త్వరగా ఈసమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అయితే ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హార్ముజ్ జలసంధిని తెవరడమేనని స్పష్టం చేశారు.

# వెనక్కి తగ్గిన 'సాథీ'!




ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్తృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం



మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారధ్యం వహిస్తున్న శ్రీ క ృష?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృష?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.

దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.


# ఫోన్.. సమస్యల జోన్

## స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం

## పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం

## చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు

## స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు



తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

### ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీర్ఘకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు.

పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

## టీఎన్‌సీసీ నూతన అధ్యక్షుడిగా మాణిక్యం ఠాగూర్



చెన్నై: తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) నూతన అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మాణిక్యం ఠాగూర్(51) నియమితులయ్యారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న కె. సెల్వపెరుంతగై తనను టీఎన్‌సీసీ బాధ్యతల నుంచి తప్పించాలని కోరడంతో పార్టీ అధిష్టానం మాణికం ఠాగూర్‌ను కొత్త అధ్యక్షుడిగా నియమించింది. ప్రస్తుతం ఆయన విరుధునగర్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తమిళనాడులో డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ వైదొలగిన నేపథ్యంలో మాణికం ఠాగూర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. తమిళనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన ఆయన జాతీయ స్థాయిలోనూ పలు రకాల బాధ్యతలను నిర్వర్తించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయనను టీఎన్‌సీసీ నూతన అధ్యక్షుడిగా నియమించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది.

### విద్యార్థి దశ నుంచే రాజకీయాలు

1975 జూన్ 1న శివగంగైలో జన్మించిన మాణికం ఠాగోర్, బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి బీఏ-ఎల్ఎల్బీ పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్న ఆయన, 1994లో చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. తర్వాత 1996లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1997లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 1999లో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. 2003 నుంచి 2005 వరకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన, 2006లో కేంద్ర ఎన్నికల అథారిటీ ఛైర్మన్‌గా, 2008లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2009లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. పార్లమెంట్ పలు స్థాయి సంఘాల్లో సభ్యుడిగా ఉన్నారు. 2013 నుంచి 2016 వరకు పార్టీ తరపున పలు రాష్ట్రాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2017 నుంచి దాదాపు మూడేళ్ల పాటు ఏఐసీసీ కార్యదర్శి హోదాలో కర్ణాటక కాంగ్రెస్ ఇంచార్జిగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ఎంపీగా గెలిచారు. 2020 నుంచి దాదాపు మూడేళ్ల పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు.

## 'ప్రభుత్వ లాంఛనాలతో భాగ్యరాజ్ అంత్యక్రియలు'.. సీఎం విజయ్ ఆదేశాలు



**న్యూఢిల్లీ,:** ప్రముఖ దర్శకుడు, నటుడు భాగ్యరాజ్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని సీఎం విజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భారతీయ సినిమాకు భాగ్యరాజ్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒక సంతాప సందేశాన్ని విడుదల చేశారు. భాగ్యరాజ్ మరణం తమిళ చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర సాంస్కృతిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దర్శకుడిగా, నటుడిగా, కథా రచయితగా సంగీత దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచిన అరుదైన ప్రతిభాశాలి భాగ్యరాజ్ అని కొనియాడారు. భాగ్యరాజ్ తన విలక్షణమైన కథన శైలి, సహజమైన హాస్యం, గ్రామీణ నేపథ్యాలను వాస్తవికంగా చూపిన విధానంతో తమిళ సినిమాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు. ఆయన సినిమాలు కేవలం వినోదాన్ని పంచడమే కాకుండా, మానవ విలువలు, సామాజిక అంశాలను ప్రతిబింబించాయని సీఎం విజయ్ వివరించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయకుడిగా సినీ జీవితాన్ని ప్రారంభించిన భాగ్యరాజ్, 1979లో 'సువారిల్లత చిత్రంగళ్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. తర్వాత ఎన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి, తమిళ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. భాగ్యరాజ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## కారులో మహిళను పొడిచిన యువకుడు.. నాటు బాంబు పేలి అదే కారులో సజీవ దహనం



**న్యూఢిల్లీ,:** కర్ణాటకలో దారుణ ఘటన జరిగింది. కారులో ఒక మహిళను కత్తితో పొడిచిన ఒక యువకుడు.. అనంతరం అదే కారులో నాటు బాంబు పేలి సజీవదహనమయ్యాడు. బాధిత యువతి, కారు డ్రైవర్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో శనివారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగేంద్ర (30) అనే వ్యక్తి బెంగళూరులో శనివారం ఒక కారు బుక్ చేసుకున్నాడు. అనంతరం తన సన్నిహితురాలైన రమ్యా ఉల్లాస్ (23)ను కారులో ఎక్కించుకున్నాడు. రమ్య స్వస్థలం ఉత్తర కర్ణాటక జిల్లా. ఆమె బెంగళూరులోని సంజయ్ గాంధీ ఆస్పత్రిలో టెక్నీషియన్‌గా పని చేస్తోంది. నాగేంద్ర, రమ్య ఉల్లాస్ కలిసి కారులో అంకోలా వెళ్తున్నారు. కారు వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరి మధ్యా కొంత దూరం వెళ్లిన తర్వాత వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో తుమకూరు జిల్లా సమీపంలోకి చేరుకోగానే రమ్యపై నాగేంద్ర కత్తితో దాడి చేశాడు. ఇదే సమయంలో ఒక నాటు బాంబుతో కూడా దాడి చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో రమ్య.. వెంటనే డ్రైవర్ ప్రవీణ్‌కు విషయం చెప్పి, అప్రమత్తం చేసింది. అతడు తనపై దాడి చేశాడని, నాగేంద్ర వద్ద బాంబు కూడా ఉందని చెప్పింది. అప్పుడే ఆమె కారులోంచి బయటకు కూడా దూకేసింది. డ్రైవర్ కూడా వెంటనే కారును ఆపి పక్కకు దిగిపోయాడు. వెంటనే నాగేంద్ర కార్ డోర్ లాక్ చేసుకున్నాడు. ఆ తర్వాత అతడు తీసుకొచ్చిన నాటు బాంబు ప్రమాదవశాత్తు పేలిందో లేక అతడే పేల్చుకున్నాడో ఇంకా తెలియదు కానీ.. ఆ బాంబు పేలి మంటలు చెలరేగాయి. కారుకు మంటలు అంటుకున్నాయి. నాగేంద్ర అందులోనే సజీవ దహనమయ్యాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. నాగేంద్ర మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కారు పేలిన ఘటనలో డ్రైవర్ ప్రవీణ్‌కు కూడా గాయాలయ్యాయి. అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించిన అధికారులు చికిత్స అందిస్తున్నారు. కత్తిపోటు గాయాలైన రమ్యను కూడా తుమకూరు జిల్లా ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు కూడా ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నారు. తుమకూరు జిల్లా ఎస్పీ కూడా ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలతోపాటు నాటు బాంబు ఎలా వచ్చింది అనే దానిపై విచారణ జరుపుతామన్నారు.

## ' ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్ష సాధింపు'



హైదరాబాద్: తనకున్న భద్రతను తొలగించడంపై మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్‌నేత నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగానే తన భద్రతను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసే తన భద్రతను తొలగించాయని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఎండగడుతున్నందుకే తనకు భద్రతను తొలగించారన్నారు. మావోయిస్టు, నక్సల్స్, ప్రభావితా ప్రాంతాల్లో పనిచేసినందుకు తనకు హోం శాఖ భద్రతను ఇచ్చిందని, రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి ఏం చేశాడని స్పెషల్ భద్రతను ఇచ్చారని ప్రశ్నించారు. తన భద్రతను తొలగించడంపై డీజీపీకి లేఖ రాశానన్నారు. తనకు ఎలాంటి హానీ జరిగినా సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత వహించాలన్నారు. భద్రతను తొలగించినంత మాత్రానా ప్రజా సమస్యలపై, కాంగ్రెస్, బీజేపీ దోపిడీలు పై ప్రశ్నించను అనుకోవడం వారి మూర్ఖత్వమని హెచ్చరించారు. .

# పాస్‌పోర్టూ పనికిరాదా?



ప్రపంచంలో ఏ దేశం పాస్‌పోర్టు శక్తిమంతమైందో లెక్కేసిచెప్పే హెన్లే పాస్‌పోర్టు ఇండెక్స్ (హెచ్‌పీఐ)... మన పాస్‌పోర్టు 75వ స్థానంలో ఉందంటూ ఈ ఏడాది మొదట్లో నిర్ధారించింది. 'హమ్మయ్య... నిరుటితో పోలిస్తే పదిమెట్లు పైకొచ్చాం' అని మన పౌరులు గర్వపడి ఆర్నెల్లు కాకుండానే దానికేమీ పెద్దగా విలువలేదనీ, భారత పౌరసత్వానికి అదేమీ రుజువు కాబోదనీ మన విదేశాంగ శాఖ తేల్చిచెప్పి, ఆ సంతోషంపై నీళ్లు చల్లింది. 'ఇది ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు... గత పుష్కరకాలంలోని నిర్ణయం కానేకాదు. 1967 నాటి పాస్‌పోర్టు చట్టమే ఆ మాట చెప్పిం'దని సెలవిస్తోంది. గత కాలపు నిర్ణయం అయినంత మాత్రాన ఏదైనా శిరోధార్యమవుతుందా... దాన్ని సమీక్షించటం, మార్చటం అసాధ్యమా అన్న ప్రశ్నలు సహజంగానే అందరిలో తలెత్తుతున్నాయి. ఈమధ్యకాలంలో ఎన్నికల సంఘం (ఈసీ) ధర్మమా అని పౌరసత్వంపై ప్రజానీకంలో ఆందోళన బయల్దేరింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పేరిట బిహార్‌లో మొదలై పలు రాష్ట్రాల్లో సాగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కావలసినంత కలవరపాటును సృష్టించింది. ఇంకా సృష్టిస్తోంది. పౌరులమని నిరూపించుకునే పత్రాలు సమర్పిస్తేనే ఓటు ఉంటుందనటంవల్ల పలు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో పౌరులు ఓటుహక్కు కోల్పోయారు. యూపీలో అలాంటివారు రెండు కోట్ల పైమాటే. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగిపోవటం తక్షణ ప్రమాదమైతే... దేశంలో నివసించటం అసాధ్యమయ్యే స్థితి ఏర్పడటం ముమ్ముందు ఎదురయ్యే ముప్పు. ఈ దేశ పౌరులని ఈసీ నమ్మితేనే ఎవరికైనా ఓటుహక్కు లభిస్తుంది. అలాగని ఓటర్ గుర్తింపు కార్డు పౌరసత్వానికి రుజువు కాబోదని ప్రభుత్వమే చెబుతోంది. ఇప్పుడు పాస్‌పోర్టు సైతం ఆ ఖాతాలో చేరింది. పదిహేనేళ్ల క్రితం మహారాష్ట్రలోని తెంభ్లీలో ఆధార్‌ను లాంఛనంగా ప్రారంభించి నప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమనీ, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినా వుంటుందనీ అన్నారు. నిరుపేదలకు ఏ గుర్తింపు కార్డూ లేకపోవటాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాజెక్టు ప్రారంభించామని కూడా చెప్పారు. తీరా సర్ ప్రక్రియ సమయంలో అది చెల్లుబాటు కాబోదని ఈసీ తేల్చి చెప్పింది. అటుపై సుప్రీంకోర్టు అనుమతించిన 12 పత్రాల్లో పాస్‌పోర్టు కూడా ఉండటం చాలామందికి ఊరటనిచ్చింది. ఇప్పుడు పాస్‌పోర్టు కూడా పౌరసత్వాన్ని నిర్ధారించటానికి పనికిరాదనటం సహజంగానే ఆందోళన కలిగిస్తుంది. అవధానాల్లో ఆశువుగా పద్యం చెప్పే అవధానికి 'నిషిద్ధాక్షరి' మాటున పృచ్ఛకుడు అడుగడుగునా అడ్డుతగులుతూ, ప్రతి పదంలోనూ అక్షరాలను నిషేధిస్తూ ముప్పు తిప్పలు పెడతాడు. వీటన్నిటినీ అధిగమించి ఛందోబద్ధంగా అందమైన పద్యాన్ని అల్లటం అవధాని పద సంపదకు పరీక్ష. పౌరసత్వం విషయంలో దేశ పౌరులకు ఇలాంటి పరీక్షే ఎదురవుతోంది. ఏ పత్రం దాఖలు చేద్దామనుకున్నా అది పనికిరాదని చెప్పటం తప్ప, పనికొచ్చేదేమిటో పాలకులు నిర్ధారణగా చెప్పరు. ఇందువల్ల సామాన్యుల్లో అభద్రతా భావన ఏర్పడటం తప్ప సాధిస్తున్నదేమిటి? పాస్‌పోర్టు చట్టం సెక్షన్ 6(2)(ఏ) ఈ దేశ పౌరుడుకాని వ్యక్తికి పాస్‌పోర్టు నిరాకరించాలని స్పష్టంగా చెబుతోంది. ప్రభుత్వం జారీ చేసే పాస్‌పోర్టే వేరే దేశాలకు ప్రమాణం. దాన్నిబట్టే వీసాలు జారీ అవుతాయి. అది పనికిరాదంటే ఆ దేశాలు అడుగుపెట్టనిస్తాయా? హెచ్‌పీఐ ర్యాంకులు సాధారణమైనవేం కాదు. ప్రపంచంలో సింగపూర్ పాస్‌పోర్టును మొత్తం 192 దేశాలు గుర్తించి, వీసా అవసరం లేకుండానే తమ భూభాగాల్లో అడుగు పెట్టేందుకు అనుమతిస్తున్నాయి. అందువల్లే అది ప్రథమ స్థానంలో ఉంది. 187 దేశాల గుర్తింపుతో జపాన్, దక్షిణ కొరియాలు... 186 దేశాల గుర్తింపుతో స్వీడన్, యూఏఈలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి. అలా చూస్తే మన పాస్‌పోర్టుకు 56 దేశాల గుర్తింపు మాత్రమే ఉంది. ఇతరచోట్లకు వెళ్లాలంటే వీసా కావాలి. వారు సైతం పాస్‌పోర్టు ఆధారంగానే వీసా జారీచేస్తారు. ఇప్పుడు విదేశాంగశాఖ తకరారుతో అంతర్జాతీయంగా ఎవరైనా తలుపులు మూస్తే మన పౌరుల గతేమిటి? ఎన్నో దేశాల్లో అన్నిటికీ చెల్లుబాటయ్యే కార్డు జారీ విధానం దశాబ్దాల క్రితమే అమల్లోకొచ్చింది. మనం మాత్రం అభద్రతాభావంతో పౌరులకు అడుగడుగునా సమస్యలు సృష్టిస్తున్నాం. ఇది సబబేనా?

# వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

### భారత్, అమెరికా బంధంలో నూతన అధ్యాయం
### ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య సాన్నిహిత్యం అద్భుతం
### యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో



వాషింగ్టన్: భారత్, అమెరికా బంధంలో మరో సరికొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. వచ్చే ఏడాది (2027) ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంలో పర్యటించనున్నట్లు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో అధికారికంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రెసిడెంట్ ట్రంప్ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం అత్యంత అద్భుతమైనదని కొనియాడిన రూబియో.. ఇరు దేశాల దౌత్య సంబంధాలు 'ఫెంటాస్టిక్' అంటూ అభివర్ణించారు. వాషింగ్టన్ డీసీలో ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన ఆయన, ఈ మెగా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తాను ఈ ఏడాది చివరికల్లా భారత్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు.

### ఫైనల్ స్టేజ్‌లో ట్రేడ్ డీల్

ట్రంప్ పర్యటన కేవలం ఒక విజిట్ మాత్రమే కాదు, దీని వెనుక భారీ వాణిజ్య వ్యూహం దాగి ఉంది. గత 16 నెలల్లో మొదటిసారిగా ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగిన జీ7 సమ్మిట్ వేదికగా మోదీ, ట్రంప్ ఇరుపక్షాల మధ్య చర్చలు జరిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చివరి దశకు చేరుకుందని రూబియో పేర్కొన్నారు. 'మేం ట్రేడ్ డీల్‌ను పూర్తి చేసేందుకు కేవలం అంగుళాల దూరంలో ఉన్నాం, ఇది చాలా సానుకూల పరిణామం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం పూర్తయితే రెండు దేశాల ఆర్థిక వ్యవస్థల్లో పెను మార్పులు రానున్నాయి.

### మోదీపై రూబియో ప్రశంసలు

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మార్కో రూబియో ఆకాశానికెత్తారు. తాను మోదీకి పెద్ద 'ఫ్యాన్' అని చెబుతూ, అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్టను మోదీ సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని కొనియాడారు. 'మోదీ భారతదేశాన్ని ఒక గ్లోబల్ పవర్‌గా (ప్రపంచ శక్తిగా) మార్చారు' అని రూబియో వ్యాఖ్యానించారు. అలాగే, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అత్యంత కీలకమైన 'క్వాడ్' (ఄఖఽ) కూటమి తదుపరి సమావేశం కోసం ఇరు దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### ఎనర్జీ సెక్టార్‌లో మెగా పార్ట్‌నర్‌షిప్

ఇక ఇంధన రంగం పరంగా భారత్ ప్రాధాన్యతను అమెరికా ప్రత్యేకంగా గుర్తించింది. ఇంధన సరఫరాను మరింత పెంచేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని రూబియో తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత భారీ క్రూడ్ ఆయిల్ ను శుద్ధి చేసే అరుదైన సాంకేతిక సామర్థ్యం కలిగిన కొన్ని దేశాల్లో భారతదేశం ఒకటని ఆయన ప్రశంసించారు. ఒకవేళ వచ్చే ఏడాది ట్రంప్ భారత్‌కు వస్తే, 2020 ఫిబ్రవరి తర్వాత ఆయనకు ఇదే మొదటి భారత పర్యటన అవుతుంది. అలాగే రెండోసారి వైట్ హౌస్ బాధ్యతలు చేపట్టాక ఇదే తొలి విజిట్ కానుంది.

# 'ట్రంప్ కన్నా పుతిన్ బెటర్'.. తేల్చేసిన భారతీయులు

### ప్రపంచ వ్యవహారాల్లో పుతిన్‌పైనే భారత్‌కు నమ్మకం
### పడిపోయిన అమెరికా క్రేజ్
### ప్యూ రీసెర్చ్ సర్వేలో సంచలన నిజాలు



న్యూఢిల్లీ: ప్రపంచ వ్యవహారాలను చక్కదిద్దడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పైనే భారతీయులు ఎక్కువ నమ్మకం ఉంచారని ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో వెల్లడయ్యింది. ఫిబ్రవరి 8 నుండి మే 13, 2026 మధ్య కాలంలో 36 దేశాల్లోని 42,151 మందిపై నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోల్‌లో, ట్రంప్ నాయకత్వంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ముఖ్యంగా అంతకుముందుతో పోలిస్తే భారతదేశంలో ట్రంప్ పట్ల నమ్మకం గణనీయంగా తగ్గడం గమనార్హం.

### రష్యా వైపే భారత్ మొగ్గు.. పుతిన్‌కు జై

ఈ సర్వే నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగలరని 51 శాతం మంది భారతీయులు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరైన నిర్ణయాలు తీసుకోగలరని కేవలం 39 శాతం మంది భారతీయులు మాత్రమే నమ్మారు. గత ఏడాది సర్వేలో ట్రంప్‌కు భారతదేశంలో 51 శాతం మద్దతు ఉండగా, ఈసారి అది భారీగా పడిపోవడం అమెరికా విదేశాంగ విధానాలకు గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

### ట్రంప్ విధానాలపై భారతీయుల తీవ్ర అసంతృప్తి

భారతదేశంలో ట్రంప్ గ్రాఫ్ పడిపోవడానికి ఆయన తీసుకున్న పలు వివాదాస్పద నిర్ణయాలే కారణమని సర్వే స్పష్టం చేసింది. అంతర్జాతీయ సుంకాలు, వెనిజువెలా, ఇరాన్ సంక్షోభాల విషయంలో ట్రంప్ తీరును మెజారిటీ భారతీయులు తప్పుపట్టారు. అలాగే అమెరికా అమలు చేస్తున్న కఠినమైన వలస విధానాలను కేవలం 32 శాతం మందే సమర్థించారు. అంతర్జాతీయ సహాయక సంస్థ అయిన 'యూఎస్ఏఐడి'ని మూసివేయడం, గాజా స్ట్రిప్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలను డొనాల్డ్ ట్రంప్ డీల్ చేసిన విధానంపై కూడా భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

### ప్రపంచవ్యాప్తంగా ట్రంప్‌కు నిరాశే..

భారత్‌లోనే కాకుండా ప్రపంచంలోని 16 దేశాల్లో ట్రంప్ రేటింగ్స్ దారుణంగా పడిపోయాయి. సర్వేలో పాల్గొన్న మొత్తం దేశాల్లో 76 శాతం మంది ట్రంప్ నాయకత్వంపై తమకు ఏమాత్రం నమ్మకం లేదని తేల్చి చెప్పారు. కేవలం 23 శాతం మంది మాత్రమే ఆయనను సమర్థించారు. జర్మనీ, ఫ్రాన్స్ వంటి ఐరోపా దేశాలతో పాటు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లోనూ ట్రంప్‌కు అతి తక్కువ రేటింగ్స్ వచ్చాయి. అయితే, ఇజ్రాయెల్‌లో మాత్రం అత్యధికంగా 66 శాతం మంది ట్రంప్ నిర్ణయాలను సమర్థించడం విశేషం.

## స్టాలిన్‌కు మరో షాక్..
## డీఎంకే కూటమి నుంచి వైదొలిగిన ఎండీఎంకే



చెన్నై: తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్‌కు మరో షాక్ ఎదురైంది. ఆయన నేతృత్వంలోని డీఎంకేతో 9 ఏళ్లుగా కలిసి ఉన్న ఎండీఎంకే ఆ కూటమి నుంచి వైదొలగింది. పార్టీ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నది. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ప్రభుత్వాన్ని స్వాగతించడంతో పాటు ఎన్నికల హామీల విషయంలో రాజీపడకుండా వ్యవహరించాలని ఒక తీర్మానంలో కోరింది. అవినీతి రహిత పాలన అందించాలని, మెకెదాటు డ్యామ్ ప్రాజెక్ట్ వంటి అంశాలపై తమిళనాడు హక్కులను పరిరక్షించడం వంటి వాటిపై ప్రభుత్వం దృఢంగా ఉండాలని సూచించింది. అయితే అధికార టీవీకే కూటమి వైపు ఎండీఎంకే మొగ్గుచూపుతున్నప్పటికీ అందులో చేరడం గురించి ఆమోదించిన తీర్మానాల్లో స్పష్టంగా ప్రస్తావించలేదు. కాగా, డీఎంకే కూటమి నుంచి వైదొలగడాన్ని ఎండీఎంకే సమర్థించుకున్నది. తమ పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలు జరిగాయని విమర్శించింది. అలాగే తమిళనాడులో అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి డీఎంకే వద్ద ఒక రహస్య ప్రణాళిక ఉన్నట్లు ఆరోపించింది. ఈ పరిస్థితుల వల్ల డీఎంకే కూటమిలో కొనసాగడం అసాధ్యమని పేర్కొంది. అయితే ఎండీఎంకే ఆరోపణలను డీఎంకే ఖండించింది. అసెంబ్లీ, పార్లమెంటులో ఎండీఎంకే ప్రాతినిధ్యం పొందేలా చేసింది డీఎంకేనే అని ఆ పార్టీ నేత సయ్యద్ హఫీజుల్లా తెలిపారు. 'వంశపారంపర్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైకో సాగించిన పోరాటానికి ఇది పూర్తిగా విరుద్ధం. ఎండీఎంకేలో ఆయన కుమారుడు దురై వైకోకు ఉన్నత స్థానం కల్పించడమే ఆ పార్టీ బలహీనపడటానికి కారణం' అని ఆయన అన్నారు. మరోవైపు డీఎంకే కూటమి నుంచి ఎండీఎంకే వైదొలగడంపై ఆ పార్టీలో అసమ్మతి రాజుకున్నది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే గుర్తుపై గెలిచిన ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు తాము డీఎంకేతోనే కొనసాగుతామని సంకేతాలు ఇచ్చారు. సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని వారు బహిష్కరించారు. దీంతో ఎండీఎంకే అధికారికంగా టీవీకేతో జతకట్టినప్పటికీ, అధికార పార్టీ శాసనసభా బలం పెరుగదు. అలాగే ఉప ఎన్నికలకు దారితీసే పరిస్థితి కూడా ప్రస్తుతం లేనట్లు తెలుస్తున్నది.

# బంగారంపై కొత్త రూల్స్..

## సౌదీకి వెళ్లే ముందు ఇది తెలుసుకోండి!

సౌదీ అరేబియా ప్రయాణికుల కోసం బంగారం డిక్లరేషన్ నిబంధనలు కఠినతరం

డిక్లరేషన్ పరిమితిని 60,000 రియాల నుంచి 40,000 రియాలకు తగ్గింపు

సుమారు రూ.10 లక్షల విలువైన బంగారం, ఆభరణాలు ఉంటే డిక్లరేషన్ తప్పనిసరి

నియమాలు ఉల్లంఘిస్తే వస్తువుల విలువలో 50శాతం వరకు జరిమానా

మనీ లాండరింగ్ నిరోధానికి దేశవ్యాప్తంగా సౌదీ ప్రభుత్వం చర్యలు



ఢిల్లీ: సౌదీ అరేబియా ప్రభుత్వం తమ దేశానికి వచ్చే, వెళ్లే ప్రయాణికుల కోసం బంగారం, విలువైన లోహాల డిక్లరేషన్ నిబంధనలను మరింత కఠినతరం చేసింది. మనీ లాండరింగ్ నిరోధక (ఏఎంఎల్) చట్టాల్లో భాగంగా ఈ మార్పులు చేసినట్లు వెల్లడించింది. తాజా నిబంధనల ప్రకారం ప్రయాణికులు తమ వద్ద ఉంచుకోగల బంగారం, ఆభరణాల డిక్లరేషన్ పరిమితిని 60,000 సౌదీ రియాల నుంచి 40,000 సౌదీ రియాలకు (సుమారు రూ.10.08 లక్షలు) తగ్గించింది. 'ఒకాజ్' అనే అరబిక్ దినపత్రిక కథనం ప్రకారం.. ఇకపై సౌదీ అరేబియాలోకి ప్రవేశించే లేదా దేశం విడిచి వెళ్లే ప్రయాణికులు తమ వద్ద 40,000 రియాలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన బంగారం కడ్డీలు, విలువైన లోహాలు, రత్నాలు లేదా ఆభరణాలు ఉంటే, తప్పనిసరిగా కస్టమ్స్‌కు రాతపూర్వక డిక్లరేషన్ సమర్పించాలి. అంతేగాక ఆ వస్తువుల విలువను నిర్ధారించేందుకు కొనుగోలు ఇన్‌వాయిస్‌ను కూడా చూపించాల్సి ఉంటుంది.

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కొత్త నిబంధనల ప్రకారం, ఎవరైనా తమ వద్ద ఉన్న బంగారం లేదా నగదు వివరాలను వెల్లడించడంలో విఫలమైతే, లేదా వారిపై మనీ లాండరింగ్ అనుమానాలు తలెత్తితే, ఆ వస్తువులను 72 గంటల వరకు స్వాధీనం చేసుకునే అధికారాన్ని జకాత్, పన్ను, కస్టమ్స్ అథారిటీ (జెడ్‌ఏటీసీఏ)కి కల్పించారు. మొదటిసారి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మనీ లాండరింగ్ అనుమానం లేనట్లయితే, స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువలో 10 నుంచి 25 శాతం వరకు జరిమానా విధిస్తారు. అదే తప్పు మళ్లీ చేస్తే, జరిమానా 50 శాతానికి పెరుగుతుంది. ఒకవేళ ఆర్థిక నేరాలకు సంబంధించిన అనుమానాలు ఉంటే, ఆ కేసులను పబ్లిక్ ప్రాసిక్యూషన్, ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్స్ విభాగానికి బదిలీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

మనీ లాండరింగ్‌పై ఉక్కుపాదం

ఈ నిబంధనల మార్పు, సౌదీ అరేబియా చేపట్టిన విస్తృత మనీ లాండరింగ్ నిరోధక చర్యలలో ఒక భాగం. ఇందులో భాగంగా ఆర్థిక సంస్థలు, ఇతర వ్యాపారాలు తమ కస్టమర్లు, ఉత్పత్తులు, లావాదేవీలకు సంబంధించిన మనీ లాండరింగ్ రిస్క్‌లను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. కస్టమర్ల గుర్తింపును ధ్రువీకరించడం, 25 శాతానికి పైగా వాటా ఉన్న కంపెనీల అసలు యజమానులను గుర్తించడం, నిధుల మూలాలను తెలుసుకోవడం తప్పనిసరి చేశారు. సరైన సమాచారం ఇవ్వని పక్షంలో లావాదేవీలను నిరాకరించే లేదా సంబంధాలను రద్దు చేసుకునే అధికారాన్ని సంస్థలకు ఇచ్చారు.

అలాగే, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు వంటి రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తుల విషయంలో మరింత కఠినమైన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీలన్నింటిలోనూ డబ్బు పంపేవారి, స్వీకరించేవారి పూర్తి సమాచారం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమానాస్పద లావాదేవీలను ఏడు పనిదినాల వరకు నిలిపివేయడం, మనీ లాండరింగ్ కేసులతో సంబంధం ఉన్న ఆస్తులను స్తంభింపజేయడం వంటి అధికారాలను కూడా ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్స్ విభాగానికి కల్పించారు. ఈ చర్యల ద్వారా దేశంలో ఆర్థిక పారదర్శకతను పెంచి, అక్రమ రవాణా ప్రవాహాలను అరికట్టాలని సౌదీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆపరేషన్ టైగర్ 3.0.. షిండేవైపు 14 మంది ఎమ్మెల్యేలు..
## ఉద్ధవ్ వర్గానికి మరో ఎదురుదెబ్బ తప్పదా..?





**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో భారీ కుదుపురాబోతున్నట్లు తెలుస్తోంది. ఉద్ధవ్ వర్గానికి చెందిన కొందరు శివసేన ఎమ్మెల్యేలు షిండే వర్గంలో చేరబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీన్ని ఆపరేషన్ టైగర్ 3.0గా అభివర్ణిస్తున్నారు షిండే వర్గపు నేతలు. తాజాగా షిండే వర్గంలోని శివసేనకు చెందిన మంత్రి గులాబ్‌రావ్ పాటిల్ దీనిపై శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఆపరేషన్ టైగర్ 3.0 ప్రారంభమైందన్నారు. దీనిలో భాగంగా ఉద్ధవ్ వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు త్వరలో డిప్యూటీ సీఎం షిండే వర్గంలో చేరుతారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన పార్టీలో 20 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అసెంబ్లీలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల ఎమ్మెల్యేలు ఇతర పార్టీలో విలీనం కావొచ్చు. దీని ప్రకారం 20 మందిలో 14 మంది ఎమ్మెల్యేలు షిండే వర్గంలో చేరితే విలీనం పూర్తవుతుంది. వారికి ఫిరాయింపుల చట్టం వర్తించదు. ఇదే జరిగితే ఉద్ధవ్ శివసేనకు భారీ ఎదురుదెబ్బ తప్పదు. ప్రస్తుతం ఉద్ధవ్ శివసేన.. శరద్‌చంద్ర పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి మహా వికాస్ అఘాడి (ఎంవీయే) కూటమిగా ఉన్నాయి. ఈ కూటమికి 60 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇటీవల ఎంవీయే సమావేశం జరిగింది. అయితే, సమావేశానికి 23 మంది ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. 37 మంది మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు. దీంతో వీరంతా షిండే వర్గంలో చేరుతారనే ప్రచారం మొదలైంది. ఇటీవలే ఉద్ధవ్ వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో చేరారు. ఇటు ఎంపీలు, అటు ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడితే ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన శివసేన మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. అయితే, తామంతా ఐక్యంగా ఉన్నామని, పార్టీలో, కూటమిలో ఎలాంటి విబేధాలు లేవని నేతలు అంటున్నారు.ఽ

# ఈ ఏడు రోజులే అత్యంత బలమైన ముహూర్తాలు!



హిందూ సంప్రదాయంలో ఏ పని తలపెట్టిన శుభ ముహూర్తాలు చూసుకోవడం ఆనవాయితీ. కొత్త వస్తువులు, వాహనాలు కొనాలన్నా మంచి రోజులు ఉండాల్సిందే. అలాంటిది జీవితంలో అత్యంత ప్రధానమైన వివాహాలు, గృహప్రవేశాల విషయంలో నక్షత్ర, రాశి బలాలకు సరిపడా ముహూర్తాలపై ప్రజలకు అచంచల విశ్వాసం ఉంటుంది. అయితే గత మే 14న అధిక జ్యేష్టమాసం ప్రారంభం కావడంతో నెల రోజులుగా శుభకార్యాలకు బ్రేక్ పడింది.

### తాళికట్టు శుభవేళ..

ఈ నెల 15తో శూన్యమాసం ముగిసింది. 16 నుంచి నిజ జ్యేష్టమాసం ప్రారంభమైంది. జూన్ 27, 28, జూలై 1, 2, 3, 4, 5, 8, 9 తేదీలలో అత్యంత బలమైన ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష పండితులు చెబుతున్నారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబర్ మాసాల్లోనూ మంచి ముహూర్తాలు ఉన్నాయని అంటున్నారు.

### వ్యాపారాలు కళకళ..

నెలరోజులుగా ముహూర్తాలు లేకపోవడంతో కల్యాణ మండపాలు, కేటరింగ్, టెంట్ హౌస్‌లు, డెకరేషన్, పూల వ్యాపారులు, పురోహితులు, బంగారం షాపులు, వస్త్రవ్యాపారులు, ఫొటోగ్రాఫర్ల వ్యాపారాలు మందగించాయి. చాలా మంది కారి?మకులకు ఉపాధి కరువైంది. జూన్ 19 నుంచి మళ్లీ సీజన్ ప్రారంభం కానుండటంతో ఈ అనుబంధ వ్యాపారాలన్నీ ఊపందుకుంటాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### రెండు వేల వరకు వివాహాలు

నెల రోజుల తర్వాత ముహూర్తాలు మొదలవడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల వరకు పెళ్లిళ్లు జరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో వధూవరులకు కావలసిన వస్త్రాలు, పట్టుచీరలు కొనేందుకు తల్లిదండ్రులు, బంధువులు షాపులకు క్యూ కడుతున్నారు. కిరాణా దుకాణాలలో కూడా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.

### 'బంగారం' లాంటి చాన్స్

పెళ్లికి ముఖ్యమైనది బంగారం. దాని ఖరీదు పెరుగుతున్నా తప్పని సరిగా బంగారం పెట్టాల్సిందే. స్వర్ణాభరణాల ధరలు పెరుతున్నా పెళ్లికి అతిముఖ్యంగా కావలసిన తాళిబొట్టు, మట్టెలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీంతో కొందరు బంగారం షాపుల వద్ద చేరి వీటిని ముందుగా ఆర్డర్ ఇచ్చి చేయించుకుంటున్నారు. మరికొందరు బంగారం ముక్క కొనుగోలు చేసి తమకు తెలిసిన తయారీదారుని వద్ద వెళ్లి ఆర్డర్ ఇస్తున్నారు.

## తెలంగాణకు రేవంత్ అన్యాయం: హరీష్‌రావు



హైదరాబాద్: కర్ణాటకలో జరిగిన మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సీక్రెట్ సమావేశమేంటో బయటపెట్టాలంటూ మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చారిత్రక ఒప్పందం అంటున్న రేవంత్.. ఆ ఒప్పందం ఏమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. "కోల్డ్ స్టోరేజ్‌లోకి వెళ్లిన గుండ్రేవుల ప్రాజెక్ట్ నేడు తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రుల సమావేశంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని, అధికారులను బయట కూర్చోబెట్టారు. నీటి వాటాల పంపకంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఇకపై ఊరుకునేదిలేదు ..కర్ణాటక ప్రతిపాదించిన నవేలితో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని గుండ్రేవుల ప్రాజెక్ట్ (20 టీఎంసీలు)ల వల్ల దిగువన ఉన్న తెలంగాణకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. రేవంత్‌రెడ్డి తన అవగాహన రాహిత్యంతో దీర్ఘకాలిక రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడంతో పాటు, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు" అంటూ హరీష్‌రావు మండిపడ్డారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ట్రంప్ కృతజ్ఞతలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. యూఎస్ కాన్సులేట్ సమీపంలోని రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేయడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో స్పందించారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో రహదారి నామఫలకాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అమెరికా రాయబారి సెర్జియో గోర్, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ సమక్షంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం తన 'ఎక్స్' వేదికగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్..'హైదరాబాద్‌లో కొత్తగా 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' ఏర్పాటు చేశారు. ఈ విధంగా గౌరవించబడిన మొట్టమొదటి అమెరికా అధ్యక్షుడిని నేనే. ధన్యవాదాలు!' అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నామకరణం ద్వారా భారత్--అమెరికా సంబంధాలు మరింత బలపడతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. కార్యక్రమం అనంతరం అమెరికా ప్రతినిధులు కూడా ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వాగతించినట్లు సమాచారం.

# 'ఆపరేషన్ సిందూర్' అమరుల్లో మన అగ్నివీర్

## కేంద్రం విడుదల చేసిన జాబితాలో మురళీనాయక్ పేరు
## మనసారా జోహార్లర్పిస్తున్న రాష్ట్ర ప్రజలు
## 2022లో ఆర్మీలో చేరిన వీర జవాన్
## బాల్యం నుంచి చదువు, క్రీడల్లో రాణింపు





పుట్టపర్తి: ఆపరేషన్ సిందూర్‌లో అమరుడైన ఆంధ్ర అగ్నివీర్ మురళీనాయక్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. కేంద్రం తాజాగా ప్రకటించిన అమరుల జాబితాలో ఆయన పేరు ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆయన ప్రాణత్యాగానికి మనసారా జోహార్లు అర్పిస్తున్నారు. దేశానికి మురళీ నాయక్ చేసిన సేవలను, ఆయన వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు. మురళీ నాయక్ ఆగస్టు 10, 2002న జన్మించారు. పదో తరగతి వరకు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లిలోని విజ్ఞాన్ పాఠశాలలో చదువుకున్నారు. మురళీనాయక్ 2016--17 విద్యా ుసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేశారు. బాల్యం నుంచి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేవారు. ఆయున తల్లి స్వగ్రామం నాగినాయని చెరువు తండా కావడంతో సోమందేపల్లిలోని అమ్మమ్మ వాళ్ల ఇంట్లో ఉంటూ విద్యాభ్యాసం పూర్తి చేశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత అనంతపురంలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ చదివారు. ఆ తర్వాత ఆర్మీ కోచింగ్ స్కూల్‌లో చేరి ఉద్యోగం సంపాదించారు. 2022లో మురళీనాయక్ ఆర్మీలో చేరారు. అప్పటి నుంచి తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామనాయక్ దంపతులు గోరంట్ల మండలం కల్లితండాలో స్థిరపడ్డారు. తొలుత మురళీ నాయక్ అసోంలో పని చేశారు. ఆ తర్వాత కశ్మీర్‌కు బదిలీ అయ్యారు. పహల్గాంలో పాక్ ఉగ్రవాదుల దుశ్చర్య నేపథ్యంలో 'ఆపరేషన్ సిందూర్'లో 2025 మే 8న మురళీ నాయక్ వీరమరణం పొందారు. కాల్పుల్లో చనిపోయే నాటికి మురళీ నాయక్ వయసు 22 ఏళ్లే. మురళీ వీరమరణం పొందిన మరుసటి రోజే గోరంట్ల మండలం కల్లి తండాకు భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. అదేనెల 11న సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. 2025 మే 13న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మురళీ నాయుక్ కుుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ తరఫున రూ.25 లక్షలు సాయం ప్రకటించారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.